
8.9.1995 శుక్రవారం 12 పేజీలు సంపుటి:67 సంచిక:34 విడి ప్రతి రూ. 2.00 లు Phone: 27354 Regd. No. HNL 18

# జమీన్ రైతు



స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

# నెల్లూరు మంత్రిత్వం హరికృష్ణకా?

## ఎన్టీఆర్ సంతానమంతా రమేష్‌రెడ్డికి పదవివ్వాలని మారాం చేస్తున్నారు!

చంద్రబాబు క్యాబినెట్‌లో నెల్లూరు ప్రాతినిధ్యం ప్రశ్నార్థకంగా మారింది. ఎవరికి అవకాశం లభిస్తుంది, వరమాల ఎవరి మెడలో పడనున్నది అన్న ప్రశ్నలకు సమాధానం ఇదమిత్థంగా చెప్పడం వీలు కావడం లేదు.

బహుశా 12 తేది మంత్రి వర్గ



*హరికృష్ణ కరుణిస్తేనే కలలు నెరవేర్తాయి!*

విస్తరణ వుండవచ్చునని హైదరాబాదు రాజకీయ వర్గాల భోగట్టా. అది తప్పితే 16 తేది జరగవచ్చు. అప్పటి వరకు ప్రతిదీ వూహాగానమే; ప్రతిదీ సందేహమే. నెల్లూరు జిల్లా నుంచి ప్రధానంగా ముగ్గురు ఎమ్మెల్యేలు మంత్రిత్వం ఆశిస్తున్నారు. నెల్లూరు రమేష్ రెడ్డి, సర్వేపల్లి చంద్రమోహన రెడ్డి, గూడూరు బల్లి దుర్గాప్రసాద్‌లు మంత్రి పదవికి ఆరాట పడుతున్నారు. ఎవరి ప్రయత్నాలు వారివి; ఎవరి ఆశలు వారివి; ఎవరి అంచనాలు వారివిగా వున్నాయి. రమేష్ రెడ్డి ఎన్టీఆర్ పై తిరుగు బాటు వర్గంలో సీనియర్ క్రింద లెక్క. రాష్ట్రంలో తొలిసారిగా లక్ష్మి పార్వతి పై విమర్శనాస్త్రాలు సంధించింది రమేష్‌రెడ్డి.

అప్పట్లో ఆయనన్నందరూ తెలివి తక్కువ వాడిగా జమకట్టారు; ఆవేశ పడ్డాడని భావించారు. హరికృష్ణను వీధిలోకి లాగిందీ రమేష్‌రెడ్డే! నెల్లూరుకు తీసుక వచ్చి, వూర్లు త్రిప్పి, హరికృష్ణకు 'జనం జబ్బు' అంటించారు. నెల్లూరులో తనను చూడడానికి ప్రజలు విశేషంగా రావడం, జేజేలు పలకడం చూసిన తర్వాత హరికృష్ణకు జిల్లాల పర్యటనల పిచ్చి బాగా ముదిరింది. అప్పటి వరకు ఆయన ఎన్టీఆర్ కొడుకుగా మాత్రమే లక్ష్మిపార్వతిని అడ్డు పెట్టుండినాడు; ఆ తర్వాత తెలుగు దేశం నాయకుడిగా ఆమెను చీల్చి చెండాడాడు. హరికృష్ణతో కలిసి తిరిగి నందుకు రమేష్ రెడ్డి ఎన్టీఆర్ కోపాన్ని చవిచూశాడు. తెలుగు దేశం ఎమ్మెల్యేల సస్పెన్షన్ పర్వం ప్రారంభ



*శతృత్వాలు కొని తెచ్చుకోవడం దేనికి?*

మైంది రమేష్ రెడ్డితోనే! అన్న అధికారంలో వుంటాడని తెలిసీ, అనుగ్రహం తప్పుతుందని తెలిసీ భయపడ కుండా లక్ష్మి పార్వతి పై సమరం చేసిన తన కంటె మంత్రిత్వానికి అర్హు లెవరన్నది రమేష్ రెడ్డి అభిప్రాయం. ఆ కోణం నుంచి ఆలోచిస్తే అది సమంజసం కూడా!

జిల్లాలోని అధిక భాగం ఎమ్మెల్యేలు రమేష్ రెడ్డి మంత్రిత్వాన్నే బలపరిచారు. ఉదయగిరి కంభం విజయ రామిరెడ్డి, సూళ్లూరు పేట పరసా రత్నం, రాపూరు ఎల్లసిరి శ్రీనివాసులు రెడ్డి బహిరంగంగానే తమ మద్దతు వ్యక్తం చేశారు. చంద్రబాబు తిరుగుబాటు సమయంలో చాలా చొరవ ప్రదర్శించి, శిబిర నిర్వాహకుడిగా వుండిన బీగా నారసింహా రెడ్డి రమేష్ రెడ్డికి సై అన్నారు. ఈ బలం, ఆ సీనియారిటీలతో రమేష్ రెడ్డికి పదవి ఖాయమనే అభిప్రాయం చాలా మందిలో వుంది. కాని హరికృష్ణను మంత్రి వర్గంలోకి తీసుకోవడం వల్ల ఆయన అనుచరుడికి గేట్లు బంద్ అయి పోతాయన్న అభిప్రాయమూ విన్పడు తూంది. హరికృష్ణ మంత్రి పదవి స్వీకరించ కుండా వుండి వుంటే చంద్రబాబు మెడలు వంచి రమేష్ రెడ్డిని మంత్రి చేసి వుండే వాడన్నది నిజం. ఇప్పుడాయనలో ఆ పట్టుదల వుంటుందా? నా పదవే నీ పదవి కదా అని రమేష్ రెడ్డిని బుజ్జగించమని చంద్రబాబు చెప్తే హరికృష్ణ కాదన గలడా?



*హరిజన కోటా ఆశ తీరేట్లు లేదు!*

రమేష్ రెడ్డి మాత్రం చాలా నమ్మకంగా వున్నారు. హరికృష్ణ తనకు అన్యాయం చేయడని నమ్ముతున్నారు.

తరువాయి 7 పేజీలో

# బాబు పై మండిపడుతున్న బాలకృష్ణ

కుటుంబ కలహాల ఆసరాతో ముఖ్య మంత్రి పదవిని అనాయాసంగా చేజిక్కించుకున్న చంద్రబాబు నాయుడు, వారం తిరక్క ముందే అదే కుటుంబ కలహాల సాలె గూటిలో చిక్కుక పోయారు. ఎన్టీఆర్ పై తిరుగుబాటులో కుటుంబం యావత్తు ఏకోన్ముఖంగా వ్యవహరించడం ఎంత విచిత్రంగా జరిగిందో, ఇప్పుడు చంద్రబాబు నాయుడుకు వ్యతిరేకంగా చీలిక వర్గం ఏర్పడడమూ అంతే విచిత్రంగా జరిగి పోతుంది. రెండూ అనూహిత పరిణామాలే!



తండ్రి దుర్గతికి తానూ కారణమన్న మనోవేదన!

> ఎన్టీఆర్ కుటుంబంలో అప్పుడే బాబుపై అక్కసు పెరిగింది; దగ్గుపాటికి పదవివ్వకుంటే కాళ్లక్రింద గోతులుత్రవ్వడం తప్పేట్లు లేదు!

కేవలం లక్ష్మిపార్వతి పై అక్కసుతో ఎన్టీఆర్ అల్లుళ్లు, కుమారులు, కూతుళ్లు, కోడళ్లు ఒకటై చంద్ర బాబును బలపరిచారు. రామారావును పదవి నుంచి దించడంలో కీలక పాత్ర




వహించారు. అయితే లక్ష్మి పార్వతి అడ్డు తొలగిన తర్వాత [illegible] అధికారానికి రావడం, [illegible] నాయకుడిగా వెలుగొందడం వీరిలో కొందరికి ఇచ్చగించడం లేదు; ఆయన ప్రాభవం వీరికి కంటగింపుగా వుంది. ఎన్టీఆర్ కుమారులు బాలకృష్ణ, జయ శంకరకృష్ణ, జయకృష్ణలు ఇప్పుడు బాబుకు వ్యతిరేకులుగా తయారైనారు. [illegible] బాలకృష్ణ [illegible] బాబు పై [illegible] వెంకటేశ్వర రావుకు [illegible]

తరువాయి 10 పేజీలో

నెల్లూరు సంగతులు

# లెక్చరర్ల గుండెల్లో వణుకు పుట్టించిన జాయింట్ కలెక్టర్

కాలేజి లెక్చరర్ల అక్రమార్జనల పై నెల్లూరులోని విద్యార్థి సంఘాలు ఒక్కుమ్మడిగా శరసంధానం చేసాయి. పిల్ల కాయల ప్రతాపానికి అయ్యవార్లు హడలి పోతున్నారు. తాము బిరా బిరా కోచింగ్ సెంటర్లలో విద్యా సేవ చేస్తున్న దృశ్యాలను వీడియోలలోకి ఎక్కిస్తారేమోనని బెదరి పోయేవారు; కొందరైతే మరి కొందరు ఏకంగా తలుపులూ, కిటికీలూ మూసేసి దొంగ చాటు పాఠాలతో దడదడ లాడిపోతున్నారు. విద్యార్థి సంఘాల ప్రకటనలు, హెచ్చరికలు మొదట్లో తాటాకు చప్పుళ్లే అని పించాయి. తీరా ఈ వ్యవహారం జాయింట్ కలెక్టర్ వద్దకు వెళ్లే సరికి ఏమి చేయాలో తెలియక లెక్చరర్లు సవాలక్ష మార్గాలు అన్వేషిస్తున్నారు. సెప్టెంబరు 5 తేది గురు పూజాదినం పుణ్యదినాన టౌన్‌లోని ఓ డజన్ మంది సీనియర్ లెక్చరర్లకు జాయింట్ కలెక్టర్ నుంచి శ్రీ ముఖాలు అందాయి. మీ కాలేజికి సంబంధించిన లెక్చరర్లు క్లాసులు ఎగ్గొట్టి కోచింగ్ సెంటర్లలో తమ ప్రతిభను అమ్ము కొంటున్నారు. అందువల్ల పేద విద్యార్థులు నష్టపోతున్నారు. కనుక తగిన చర్యలు తీసుకొని నివేదికలు అంద జేయవలసిందిగా జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ గిరిధర్ వి.ఆర్.సి. సర్వోదయ, వేణు గోపాలస్వామి కళాశాల ప్రిన్సిపల్లను కోరారు. కలెక్టర్ ఆఫీసు నుంచి వచ్చిన ఈ ముద్దాయిల లిస్టులో టౌన్‌లోని

**ట్యూషన్లు చెప్పేలెక్చరర్ల ఇళ్లలో వీడియోలు తీస్తారట- భరతం పడ్తారట!**

ట్యూషన్ సామ్రాట్టులు చాలా మంది వున్నారు. లెక్చరర్ల హక్కుల కోసం పోరాడే ఆక్టా సంఘ నాయకులు, ట్యూషన్ల పితామహులు వారిలో వుండగా, ఈ వలలోంచి తప్పించు కొన్న పెద్ద పెద్ద చేపలు కూడా కూడా ఎన్నో వున్నాయి. నెల్లూరులో ట్యూషన్లు చెప్పే కాలేజి లెక్చరర్లు కేవలం డజన్ మందే అనడం హాస్యాస్పదం. వాళ్ల సంఖ్య వంద వరకు వుంది. బహుశా ఇది ప్రథమ జాబితానేమో. జాయింట్ కలెక్టర్ గిరిధర్ గారికి ఈ సమస్య పట్ల మంచి అవగాహన వుంది. పూర్వం ఆయన పని చేసిన ప్రదేశాలలో ట్యూషన్లను అరికట్టడానికి గట్టిగా కృషి చేశారని వినికిడి. అయినా కళాశాల ప్రిన్సిపాళ్లు ఈయనకు సానుకూలంగా స్పందిస్తారా అనేది సందేహం! జిల్లా ఎన్.ఎస్.యు.ఐ. విద్యార్థి సంఘం అధ్యక్షుడు ట్యూషన్లు చెప్పే అయ్యవార్ల పైళ్లు, ఫోటోలు, వీడియో ఫిలిమ్స్ తీసి ఈ కార్యక్రమాన్ని రీసెర్చి ప్రాజెక్టుగా కలెక్టరుకు సమర్పిస్తున్నాడట. 15 రోజులుగా వివిధ విద్యార్థి సంఘాలు ఈ విషయమై రిలే నిరాహార దీక్షలు చేస్తున్నాయి. ప్రిన్సిపల్లు ఎప్పటికీ లెక్చరర్ల పక్షమే అనే దానికి ఇటీవల వి.ఆర్., వేణు గోపాలస్వామి కళాశాలలోని లెక్చరర్లకు శాంక్షన్ అయిన 'లాంగ్‌లీవ్' ను వుదాహరణగా చెప్పవచ్చు. ట్యూషన్ల జాడ్యం అన్ని చోట్లా వున్నదే. కానీ నెల్లూరులో వున్నంత విచ్చలవిడి స్వైర

కొరవ 11 పేజీలో

# ఫైళ్లు తాకే పనిలేదు, సిబ్బంది పై చర్య లేదు, ఎందుకీ దండగ పదవి?

రాష్ట్రంలోని నగర పాలక సంస్థల మేయర్లు, మునిసిపల్ అధ్యక్షుల సమావేశాన్ని విజయ వంతం చేసేందుకు మునిసిపల్ ఛైర్మన్ ఆనం వివేకానంద రెడ్డి ఏర్పాట్లలో మునిగి తేలుతున్నారు. 1954 సంవత్సరంలో అప్పటి మునిసిపల్ ఛైర్మన్ ఎసి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరులో రాష్ట్ర సమావేశం జరిగింది. లక్షలాది ప్రజల అభిమానంతో ఛైర్మన్ కుర్చీ పై కూర్చొనే వారికి ప్రజల అవసరాలు తీర్చే ఫైల్ పై సంతకం చేసే అధికారాన్ని కూడా గత ప్రభుత్వాలు లేకుండా చేసాయట. రాష్ట్ర వ్యాపితంగా ఈ విషయమై మొన్నటి ఎన్నికల్లో గెలుపొందిన మేయర్లు, ఛైర్మన్లు హైదరాబాద్, విజయ వాడలో సమావేశాలు ఏర్పాటు చేసుకొని తమ బాధలు చర్చించు కొన్నారు. ఇటీవల అనేక వుద్యమాలకు నెలవైన నెల్లూరు నుంచే హక్కులు, ప్రజావసరాల పై వుద్యమం సాగించాలన్న వివేకానంద రెడ్డి నిర్ణయాన్ని అందరూ ఆమోదించి, 20 తేది నెల్లూరు వస్తున్నారు. ఈ సమావేశం ఏర్పాట్ల గూర్చి వివేకానంద రెడ్డి 4 తేది పత్రికల వారికి వివరించారు. వి.ఆర్.సి. గ్రౌండ్‌లో ఏర్పాటు చేస్తున్న ఈ సమావేశాన్ని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి తమ్మినేని సీతారాం ప్రారంభిస్తారు. డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి, రిటైర్డ్ ఐ.ఎ.ఎస్. అధికారి ఎం.ఎస్. గిల్లాని, ఎమ్మెల్యే రమేష్ రెడ్డి పాల్గొంటారు.

అత్యవసర సమయాల్లో సైతం ప్రజావసరాలు తీర్చలేని స్థితిలో ప్రస్తుతం ఛైర్మన్లు వున్నారట. ఛైర్మన్ పదవి అలంకార ప్రాయమైందని, చట్టం అధికారుల చేతిలోకి మంత్ర దండ మయ్యిందని; కమీషనర్ల చేతిలో అన్ని అధికారాలు ఇవ్వడం వల్ల ఛైర్మన్లు నిస్సహాయులై పోయారని వివేకానంద

**మునిసిపల్ ఛైర్మన్ వైరాగ్యం- పోరాటానికి సమాయత్తం!**

రెడ్డి వాదన. మునిసి పాలిటీలకు నిధుల్లేవని, జీతాలు కూడా చెల్లించలేని మునిసి పాలిటీలు ఎన్నో వున్నాయని, సిబ్బంది జీత భత్యాలు ప్రభుత్వమే భరించాలన్న అభ్యర్థన అరణ్య రోదన అవుతున్నట్లు చెప్పారాయన. సిబ్బంది పై క్రమ శిక్షణ చర్య తీసుకొనే అధికారం లేక పోవడం వల్ల ఛైర్మన్లకు సిబ్బంది పై అజమాయిషీ లేకుండా పోయిందని. ప్రజల కోసం వీధి దీపాలు వెలిగిస్తే ఛార్జీ వసూలు చెస్తున్న విద్యుత్ శాఖ

కొరవ 8 పేజీలో

## ఉత్తరక్రియలు



# పెనుబల్లి భక్తవత్సలునాయుడు

31.8.1995 తేది హఠాత్తుగా చిరుప్రాయంలోనే పరమపదించారు. వారి ఆత్మకు చిరశాంతిని కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

### ఉత్తరక్రియలు

13.9.95 తేది బుధవారం శిలాప్రతిష్ఠ
14.9.95 తేది గురువారం శిలోద్వాసన
(బ్రాహ్మణబియ్యాలు)

అల్లూరు మండలం పురిణి గ్రామములో స్వగృహమున జరుగును.
బంధుమిత్రులు తెలియగోరుతాము.

జననం:8.3.1962 మరణం: 31.8.1995

పెనుబల్లి మైథిలి - భార్య
కూతురు - కుమారుడు
సుష్మ - శివతేజ

తల్లి - పెనుబల్లి సుశీలమ్మ
తండ్రి - చంద్రశేఖరయ్య

చిన్నమ్మ - చిన్నాన్నలు
పెనుబల్లి శ్రీనివాసులు - ప్రమీలమ్మ
పెనుబల్లి హనుమంతరావు - వేదవతి
వాసిలి రాజేంద్రప్రసాద్ - విజయలక్ష్మి

మేనమామలు - అత్తలు
పురిణి శ్రీనివాసులు - వసంత
డా.పురిణి చంద్రశేఖరయ్య - ఉష
పురిణి కోదండరామయ్య - ఉలూచి

అక్కలు - బావలు
జె.సుబ్బరాయులు - నిర్మల
ఆర్. మధుసూదన రావు - శైలజ

సోదరులు
పెనుబల్లి సుధాకర్ - మధుమతి
పెనుబల్లి దయాకర్ - మాధవి
వాసిలి వాసు

## శుభప్రారంభం

నెల్లూరు ప్రాంతంలో ప్రప్రథమంగా ప్రవేశపెడ్తున్న

**నాసల్ & సైనస్ (NASAL & SINUS) ఎండోస్కోప్**

విదేశాలలో అత్యుత్తమ శిక్షణ పొంది, అపార అనుభవం సంపాదించి,
రోగ నిర్ధారణలో, చికిత్సలో అందరి మన్ననలు పొందిన

**డాక్టర్ వై.ఎన్.రెడ్డి గారి**

క్లినిక్‌లో NASAL & SINUS ENDOSCOPY పరికరాన్ని దక్షిణ
భారతంలో ప్రఖ్యాతి గాంచిన చెవి, గొంతు, ముక్కు వ్యాధుల స్పెషలిస్ట్

**డాక్టర్ కె.కె. రామలింగం, F.R.C.S. (ENT)**

10.9.95 తేది సాయంత్రం 5.30 గంటలకు నెల్లూరు శంకరాగ్రహారంలోని
ENT Clinic (వై.ఎన్.రెడ్డి గారి ఆస్పత్రిలో) ప్రారంభించెదరు.

డాక్టర్ జె. శేషారెడ్డి
రామచంద్రారెడ్డి ఆసుపత్రి

డాక్టర్ సి.ఆర్.రెడ్డి
I.M.A. అధ్యక్షుడు

ముఖ్యఅతిథులుగా పాల్గొనెదరు



**8.9.1995**



## ప్రథమ వార్షికోత్సవం



## కృష్ణ ఆటో క్రెడిట్స్ & కృష్ణ ఆటో ఫైనాన్స్

సూర్యకాంప్లెక్స్ మిద్దెమీద, పొగతోట, నెల్లూరు. ఫోన్: **26184**

ప్రారంభించి నేటికి **(8.9.94 తేది)** ఒక సంవత్సరం పూర్తయింది. అనతికాలంలోనే మీ సహాయ సహకారాలను, మన్ననలను పొంది రెండవ సంవత్సరంలో ప్రవేశిస్తున్న శుభసందర్భంలో ఆదరించిన వారందరికీ మా హృదయపూర్వక కృతజ్ఞతలు - భవదీయుడు **పచ్చిపాల వెంకురెడ్డి**

We Finance all types of two wheelers & four wheelers. **And** all Shares in Primary & Secondary Market.


Edited, Printed and Published by Nellore Dolendra Prasad at Zaminryot Press, Offset Printing at Nayagara Paper Products (I) ltd., NELLORE